ఇంటర్‌లో ప్రతిభకనబర్చిన నిషాద్‌ను శాలువాతో సన్మానిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి

విద్యార్థికి మాజీ మంత్రి సన్మానం

వనపర్తి, ఏప్రిల్ 26(నమస్తే తెలంగాణ) : ఇంటర్ సీఈసీ ఫస్టియర్‌లో 500 మార్కులకు గానూ 484 మార్కులు సాధించిన వనపర్తి పట్టణానికి చెందిన విద్యార్థి నిషాద్‌ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శనివారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారన్నారు. బాగా చదువుకునే విద్యార్థులకు తాను అండగా ఉంటానని సింగిరెడ్డి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, అశోక్, మంద రాము, శ్రీనివాస్ న్నారు.

పలువురికి ఎల్ వోసీలు అందజేసిన ఎమ్మెల్యే


బాధిత కుటుంబాలకు ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 26 : నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శనివారం బాధితులకు ఎల్ వోసీ కాపీలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అలం పూర్ నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివెళ్లి రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. అనంతరం మానవపాడు మండలంలోని కొర్విపాడు గ్రామానికి చెందిన పెద్ద రామోజీకు ఆపరేషన్ నిమిత్తం రూ.3లక్షలు, మద్దూరు గ్రామానికి చెందిన చెన్నప్పకు మంజూరైన రూ.4లక్షల ఎల్ వోసీని బాధితుల కుటుంబాలకు అందించామన్నారు. కార్యక్రమంలో పార్టీ యువజన నాయకులు కిశోర్, అశోక్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, గోపాల్, రఘురెడ్డి పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధికారి రవీంద్రనాయక్

మదనాపురం పీహెచ్‌సీలో ఫార్మసీ స్టోర్‌ను పరిశీలిస్తున్న రవీంద్ర నాయక్

కొత్త కోట/మదనాపురం ఏప్రిల్ 26 : ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అధికారి రవీంద్రనాయక్ వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం కొత్త కోట, మదనాపురం మండల్లాలోని పీహెచ్‌సీలను డీఎంహెచ్‌వో శ్రీనివాసులుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాయక్ మాట్లాడుతూ విధుల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిం చొద్దని సూచించారు. కొత్త కోట దవాఖానలో మొత్తం ఎన్ని వ్యాక్సిన్‌లు ఉన్నాయని వైద్య సిబ్బంది అడిగి తెలుసుకొని, దవాఖానలో ఎల్లప్పుడు 12 వ్యాక్సిన్‌లు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా దవాఖానలోని ఏఎన్‌సీ రిజిస్టర్‌ను, ఈడీడీ మందుల స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. మదనాపురం పీహెచ్‌సీలో అందిస్తున్న ఓపీ, ఐపీ వివరాలు, సాధారణ కాన్పులు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు తదితర వాటి గురించి డాక్టర్ భవానిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి బి.శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ అధికారి సాయినాథ్ రెడ్డి, జిల్లా ఇమ్యూనేషన్ అధికారి డాక్టర్ పరిమళ, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఝాన్సీ, వైద్యురాలు ఆసియా బేగం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు డ్రైవింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- ఎస్సీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, ఏప్రిల్ 26 : తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సీ రావుల గిరిధర్ హెచ్చరించారు. శనివారం డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌లో పట్టుబడిన వారికి పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ కౌన్సెలింగ్ సెంటర్‌ను ఎస్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రంకెన్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌లో పట్టుబడిన వారికి, వారి తల్లిదండ్రులకు ప్రతి శనివారం కౌన్సెలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారన్నారు. మైనర్లు బైక్ నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు శిక్షలు కఠినంగా ఉంటాయని లైసెన్స్‌లు సీజ్ చేస్తామని ఎస్సీ హెచ్చరించారు. కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణ, పట్టణ ఎస్సై హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై సురేందర్, ట్రాఫిక్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాడిఫైడ్ సైలెన్సర్స్ పెట్టుకుంటే చర్యలు

వపనర్తి టౌన్, ఏప్రిల్ 26: వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లను పెట్టుకుంటే చర్యలు తప్పవని వనపర్తి సీఐ కృష్ణయ్య చెప్పారు. శనివారం జిల్లా కేంద్రంలో శబ్ద కాలుష్య నివారణకు వనపర్తి పోలీసులు చర్యలు చేపట్టారు. 66 సైలెన్సర్లను జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఎదుట రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు. నెల రోజులుగా జిల్లా కేంద్రంలోని 66 మాడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి వారికి రూ.1000 జరిమానా విధించామని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై హరిప్రసాద్ ట్రాఫిక్ ఎస్సై సురేందర్ ఉన్నారు.

రజతోత్సవ సభకు సైనికుల్లా కదలిరావాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

వెంకటాపురంలో రజతోత్సవ సభ పోస్టర్లను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అయిజ : సభ పోస్టర్లు విడుదల చేస్తున్న బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

అయిజ, ఏప్రిల్ 26 : వరంగల్ జిల్లా, ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు, గులాబీ దండు సైనికుల్లా కదలిరావాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం అయిజ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులు జమాలుద్దీన్‌తో కలిసి కుర్వ పల్లయ్య బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్లను విడుదల చేశారు. గత పదేండ్ల పాలనలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపాడన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు, అభివృద్ధి పనులు పకడ్బందీగా చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చాడని పేర్కొన్నారు. కేసీఆర్ 25ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో మలుపులు చోటుచేసుకున్నాయన్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా స్వరాష్ట్ర కాంక్ష నెరవేరిందని, ఏర్పడిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చాలనే లక్ష్యంతో పదేళ్లు అహర్నిషలు కృషి చేశాడన్నారు. గాంధేయ మార్గంలో తెలంగాణ రాష్ట్రం సాకారం అయిందన్నారు. ఎవరెవరూ ఎక్కడున్నా ఒక్కరోజు ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతీ పల్లె నుంచి గులాబీ శ్రేణులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో రాజు, వాజిద్, భీమన్న, బీరప్ప, శ్రీనివాసులు, సుభాన్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ దిమ్మెలకు రంగులు వేసి సిద్ధం చేస్తున్న నాయకులు

అయిజ మండలం నుంచి..

అయిజ రూరల్ , ఏప్రిల్ 26 : వరంగల్‌లో ఆదివారం జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు అధికసంఖ్యలో తరలిరావాలని మాజీ ఎంపీటీసీ బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో రజతోత్సవ సభ పోస్టర్లను శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మత్తాలి, తిమ్మన్న, వీరేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సభకు భారీగా తరలిరావాలి

ఖిల్లా ఘణపురం, ఏప్రిల్ 26: ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మండలకేంద్రంతో పాటు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ అధినేత రజతోత్సవ సభను నిర్వహించేందుకు పూనుకున్నారన్నారు. అందుకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

సభకు వెళ్లడానికి సిద్ధం

మల్దకల్, ఏప్రిల్ 26 : వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ మండల నాయకుడు తాటికుంట మాజీ ఉప సర్పంచ్ వీరేశ్‌గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి బాసు హన్మంతు నాయుడు ఆధ్వర్యంలో వరంగల్ సభకు వెళ్తున్నామన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో సభపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అలాగే మండలానికి ఆర్టీసీ బస్సులు 5, 15 తుఫాన్ వాహనాలను కేటాయించారన్నారు. ఈ వాహనాలన్ని కూడా ఆదివారం ఉదయం 5గంటలకు అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. 500 నుంచి 800 మంది పార్టీ కార్యకర్తలు సభకు పయనం అయ్యారన్నారు. గతంలో కన్నా ఈసారి గ్రామాల్లో మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అభిమానం పెరిగిందన్నారు. ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన గద్వాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తుందన్నారు.

సభను సక్సెస్ చేయాలి

పాన్‌గల్, ఏప్రిల్ 26: ఆదివారం వరంగల్‌లో జరిగే కేసీఆర్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీచంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ రజతోత్సవ సభ ద్వారా రాజకీయాల్లో పెనుమార్పులు సంభవిస్తాయని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయదుందుభీ మోగిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంనుంచి రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నవీన్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న బీఆర్ఎస్ జెండాలు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 26 : వరంగల్ జిల్లాలో ఆదివారం జరిగే రజతోత్సవ సభకు వార్డు వారీగా బీఆర్ఎస్ జెండాలను పార్టీ శ్రేణులు ముస్తాబు చేస్తున్నారు. తెలంగాణ సాధించిన పార్టీగా 25 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా భారీ ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివెళ్తున్నామని జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ చెప్పారు. 33వ వార్డు మున్సిపల్ కార్యాలయ సమీపంలో పార్టీ దిమ్మెలను పరిశీలించారు. వరంగల్ సభకు వెల్లువల తరలివస్తున్నారని వారు చెప్పారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, నందిమల్ల అశోక్, రామచంద్రారెడ్డి, రహీం, యుగంధర్, కృష్ణయ్య, నాగరాజు, శివ, వెంకటేశ్ ఉన్నారు.

'భూ భారతి' తో సమస్యల సత్వర పరిష్కారం

- కలెక్టర్ సంతోష్

భూ భారతి అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గట్టు, ఏప్రిల్ 26 : భూభారతి చట్టంతో కోర్టులకు వెళ్లకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నదని కలెక్టర్ సంతోష్ స్పష్టం చేశారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయ ఆవరణలో భూభారతి చట్టం-2025పై అవగాహన సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో అన్ని రకాల భూ సమస్యలకు సులభతరమైన పరిష్కారం లభించనున్నదన్నారు. ఆధార్‌కార్డు మాదిరిగా రైతులకు ప్రత్యేక సంఖ్యతో భూదార్ కార్డులను కూడా ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. భూ భారతి చట్టంపై రైతులు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ సమస్యలకు సంబంధించి గట్టు మండలం నుంచే ఎక్కువ ఫిర్యాదులు వస్తాయని, అయినా కూడా 90శాతం వరకు సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. మిగిలిన వాటిని కూడా త్వరలో పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. త్వరలో గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మీనారాయణ కూడా మాట్లాడారు. కాగా చట్టంపై రైతుల అనుమానాలు, సందేహాలను కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ సంతబజారులో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ సేవలను సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు. ఆంగ్ల అక్షరమాల, తెలుగు వర్ణమాలపై చిన్నారులను కలెక్టర్ ప్రశ్నించగా వారు చక్కగా చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారుల పునాది మరింత బలపడే విధంగా చూడాలన్నారు. చిన్నారుల బరువు, ఎత్తులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఎండీ సలీముద్దీన్, డిప్యూటీ తాసీల్దార్ విజయ్, ఎంపీడీవో చెన్నయ్య, వ్యవసాయ యాధికారి హన్మంతరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

వీడిన మిస్టరీ

- భర్తను కడతేర్చిన భార్య, ఆమె ప్రియుడు
- నలుగురు అరెస్టు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ మొగిలయ్య

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మొగిలయ్య

గద్వాల అర్బన్, ఏప్రిల్ 26 : అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని సొంత భర్తను చంపాలని భార్య ప్రియుడిని ఒత్తిడి చేయగా ఆ వ్యక్తి మరో ఇద్దరికి డబ్బు ఆశ చూపి ప్రియురాలి భర్తను చంపించిన కేసును పోలీసులు చేధించారు. . శనివారం జిల్లా కేంద్రంలోని సీఐ కార్యాలయంలో హత్య కేసుకు సంబంధించి పలు విషయాలను డీఎస్పీ మొగిలయ్య వెల్లడించారు. ఈనెల 19వ తేదీన కేటీదొడ్డి శివారు ప్రాంతంలో హనుమప్ప గుట్ట వద్ద ఉపాధి కూలీలు ఇంకుడు గుంతల కోసం పనులు చేస్తున్న క్రమంలో మట్టి దిబ్బలో దుర్వాసన రావడంతో విషయాన్ని బస్సాపురం ఫీల్డ్ అస్టెంట్ వెంకటేశ్ గౌడ్‌కు సమాచారం అందించారు. ఆయన ఈ విషయాన్ని కేటీదొడ్డి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ అనుమానాస్పదంగా మృతదేహం పూడ్చడంతో అనుమానం వ్యక్తం చేస్తూ ఫీల్డ్ అస్టిసెంట్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందంతో ఈ కేసును చేధించేందుకు ప్రయత్నం చేయగా... శనివారం ఉదయం విశ్వసనీయ సమాచారం మేరకు మైలగడ్డ స్టేజీ సమీపంలో అనుమాని తులు ఉన్నట్లు గుర్తించి వారిని పట్టు కొని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో వారిని విచారించగా.. కేటీదొడ్డి మండలంలోని గంగన్‌పల్లి గ్రామనికి చెందిన శ్రీదేవి(పద్మ) మల్దకల్ మండలంలోని మద్దెల బండ గ్రామానికి చెందిన నర్సింహులుకు 12 ఏండ్ల కిందట వివాహం జరిగింది. కొన్ని రోజులు వీరి కాపురం సాఫీగా సాగింది. భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో భార్య శ్రీదేవి తన తల్లిగారి ఊరైన గంగన్‌పల్లిలో చిన్న గుడిసె వేసు కొని జీవనం సాగిస్తుంది. భర్త నర్సింహులు అప్పుడప్పుడు భార్య దగ్గరకు వచ్చి వెళ్లేవాడు. ఈ క్రమంలో గంగన్‌పల్లికి చెందిన వరుసకు మామా అయిన అంజలప్పతో శ్రీదేవి వివాహేతర సంబంధం ఏర్పరు చుకున్నది. విషయం తెలుసుకున్న భర్త భార్యతో గొడవపడ్డాడు. తన భర్తను ఎలాగైనా చంపాలని లేకపోతే మనకు ఇబ్బందులు తప్పవని ప్రియుడు అంజలప్పని శ్రీదేవి ఒత్తిడి చేసింది. దీంతో నర్సింహులును హత్య చేసేందుకు గట్టు మండలానికి చెందిన గోవిందుతో రూ.లక్షకు ఒప్పందం చేసుకున్నాడు. దీంతో గోవిందు నర్సింహులుతో స్నేహం పెంచుకొని పథకం ప్రకారం ఈనెల 17న మైలగడ్డ స్టేజీలోని బెల్ట్ షాపులో మద్యం తీసు కొని బైక్ మీద ఎక్కించుకొని కేటిదొడ్డి శివారు ప్రాంతంలోని హనుమప్ప గుట్ట వద్ద తీసుకెళ్లి మద్యం తాగారు. ఈ క్రమంలో నర్సింహులుకు గోవిందు ఎక్కువ మొతాదులో మద్యం పోయడంతో నర్సింహులు మద్యం మత్తులోకి వెళ్లాడు. ఇదే అదునుగా భావించి గోవిందు వరుసకు మామా అయిన బస్సాపురం గ్రామానికి చెందిన ఆంజనేయులును పిలుచుకొని రూ.50వేలు ఇస్తానని చెప్పి ఆశ చూపించి ఇద్దరు కలిసి గొంతు గొసి హత్య చేశారు. అనంతరం ఇంకుడు గుంతలో పూడ్చి అక్కడి నుంచి పరారయ్యారు. వీరి వద్ద నుంచి కత్తి, బైక్, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఏ1గా శ్రీదేవి, ఏ2గా అంజనప్ప, ఏ3గా గోవిందు, ఏ4గా ఆంజనేయులు నిర్ధారించి వీరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసును చేధించిన కానిస్టేబుల్ రంజిత్ కుమార్, రజిని బాబు, మహబూబ్‌పాషా, రమేశ్‌లను ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో సీఐ శ్రీను, కేటీదొడ్డి ఎస్సై శ్రీనివాసులు ఉన్నారు.

పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్

- 49 బైక్‌లు, 3 ఆటోలు స్వాధీనం

అయిజ, ఏప్రిల్ 26 : అయిజ పట్టణంలోని ఎస్సీకాలనీలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డీఎస్పీ మొగులయ్య ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎస్సీ కాలనీని జల్లెడ పట్టారు. ధ్రువీకరణ పత్రాలు, సరైన పత్రాలు లేని 49 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మూడు రాష్ట్రాలకు సరిహద్దుగా అయిజ పట్టణం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి పట్టణంలోకి ప్రవేశిస్తారనే ముందస్తు సమాచారంతో తనిఖీలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సీఐ టాటాబాబు, ఎస్సై శ్రీనివాసరావు, శాంతినగర్ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి నిర్వాహకులు, రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

పెద్దమందడి, ఏప్రిల్ 26 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. మండలంలోని అల్వాల, జగతిల్లి, చిన్నమందడి, మని గిల్ల, వెల్టూరు గ్రామాల్లో శనివారం ధాన్యం కొను గోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులు సేద తీరేందుకు కొను గోలు కేంద్రాల్లో టెంట్లు, మంచి నీరు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని లేక పోతే సెంటర్ మూసివేస్తామని హెచ్చరించారు. రైతులు ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కేంద్రాల నిర్వాహకులపై ఉందన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

అలంపూర్, ఏప్రిల్ 26 : పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై వెంకటస్వామి కథనం ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని ఇమాంపురం శివారులో గుర్తు తెలియని వ్యక్తి శవం గుర్తించారు. ఘటనా స్థలం చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహానికి శవ పరీక్ష నిమిత్తం అలంపూరు దవాఖానకు తరలించారు. మృతుడి మృతిపై ఆరా తీశారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు మృతుడు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి రఘుపతి కల్వాల(55)గా గుర్తించారు. కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసున మోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 26 : ఉండవెల్లి మండలం నుంచి కర్నూల్ అక్రమంగా రేషన్ బియ్యం రవాణా చేస్తున్న ఆటోను పోలీసులు పట్టుకున్న ఘటన శనివారం చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం.. ఉండవెల్లి మండలం పోతులపాడుస్టేజి సమీపంలో కుర్వ అశోక్‌కుమార్, తన తల్లి కురువ శివమ్మ ఇద్దరు కలిసి ఆటోలో మానవపాడు, ఉండవల్లి మండలాల్లో పలు గ్రామాల్లో 3 క్వింటాళ్ల రేషన్ బియ్యం కొను గోలు చేసి 8 సంచులలో బియ్యం ఆటోలో కర్నూల్ వైపునకు వెళ్తుండగా గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానంతో ఆటోను తనిఖీ చేశారు. రేషన్‌బియ్యం ఉన్నట్లు గుర్తించి ఎలాంటి అనుమతులు లేక పోవడంతో బియ్యం ఆటోను ఉండవెల్లి పోలీస్‌స్టేషన్ తరలించి ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మోటర్ల తొలగింపు

మానవపాడు, ఏప్రిల్ 26 : మండలకేంద్రంలో బీసీ కాలనీలో మిషన్ భగీరథ అధికారులు పోలీసుల సాయంతో మోటార్లను తొలగించారు. కొద్ది రోజులుగా కాలనీలో భగీరథ తాగునీరు సరిగా రావడం లేదని కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేశారు. రెండురోజుల కింద అధికారులు కాలనీలో పర్యటించి నీటి సరఫరాను పరిశీలించారు. శనివారం ఉదయం ఎస్సై సహకారంతో మోటర్లను తీసేయాలని ఆదేశించారు. కాని గ్రామస్తులు మాత్రం మాకు సమృద్ధిగా నీటి సరఫరా చేస్తే మోటర్లు ఎందుకు వేసుకుంటాకుని అధికారిని ప్రశ్నించారు. కాలనీలో నీటి విని యోగం ఎక్కువగా ఉందని నీటిసరఫరాలో అంతరాయం లేకుండా అందించాలని గ్రామస్తులు అధికారిని కోరాకు. మోటర్లు లేకుండా నీటిని వాడుకోవాలని ఎస్సై చంద్రకాంత్ కాలనీ వాసులకు సూచించారు. కాలనీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

ప్రమాదాలకు గురి కావొద్దు

పెబ్బేరు, ఏప్రిల్ 26 : వేసవిలో ఎండ వేడిమి తట్టుకోలేక చాలా మంది చెరువులు, బావుల్లో ఈతకు దిగుతూ సేదతీరుతుంటారని, ఈ సమయంలో ప్రమాదాలకు లోను కావొద్దని శ్రీరంగాపురం ఎస్సై రామకృష్ణ తెలిపారు. శనివారం రంగనాథస్వామి ఆలయ సముదాయంలోని కోనేరులో ఈత కొడుతున్న యువకులు, పిల్లలకు ఆయన అవగాహన కల్పించారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత
- 300 మంది న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి వైద్య పరీక్షలు

మెడికల్ క్యాంపును ప్రారంభించి మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి సునీత

వనపర్తి టౌన్, ఏప్రిల్ 26 : ప్రస్తుత కాలంలో ప్రతిఒక్కరూ తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత సూచించారు. శనివారం వనపర్తి జిల్లా కోర్టు అవవరణంలో బార్ అసోసియేషన్ , యశోద దవాఖాన హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆరోగ్యానికి కాపాడుకు నేందుకు నడక, వ్యాయామం, యోగా, ధాన్యం వంటి నిజ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. 40 ఏండ్లు పైబడిన వారు 6నెలలకు ఒక్కసారైనా హెల్త్ చెకప్ చేయించుకుకోవాలన్నారు. అనంతరం 300 మంది జ్యూడిషియల్ సిబ్బంది, న్యాయవాదులు వారి కుటుంబ సభ్యులకు 30 మంది యశోద దవాఖాన సిబ్బంది అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. అనం